క్లుప్తంగా

పొగనారు మడుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జరుగుమల్లి: పొగనారు మడుల్లో సమగ్ర సమస్య రక్షణ చర్యలు చేపట్టాలని టుబాకో బోర్డు శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. టంగుటూరు పొగాకు వేలం కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు, అలాగే జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాల్లో పొగనారు మడులను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రస్తుతం నెలకొన్న బెట్ట పరిస్థితుల రీత్యా డ్రిప్ ద్వారా నీరందించలేని రైతులు నేలను మెత్తగా దుక్కి దున్ని సిఫార్సు చేసిన ఎరువులు వేసి, వర్షాలు పడిన వెంటనే పొగనారు నాటుకోవాలని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎ. శ్రీనివాసరావు సూచించారు. వర్షాలు కురవని పక్షంలో మొక్కలు ఎదగడానికి నీటిలో కరిగే 19.19.19 ఎన్‌పీకే ఎరువు 3 గ్రాములను ఒక లీటరు నీటిని కలిపి బూస్టర్ డోస్‌గా పిచికారీ చేయాలని చెప్పారు. తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. సీనియర్ ట్రేడింగ్ అధికారి జి.సిద్ధిరాజు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.అనూరాధ, సీనియర్ శాస్త్రవేత్త జి.ప్రసాద్‌బాబు, ఐటీసీ శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, జె.శ్రీదేవి, యు.శ్రీనివాసరావు, జి.వెంకట్రావు, ఎ.రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ

టంగుటూరు: రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన శనగ విత్తనాలను రాయితీపై పంపిణీ చేసేందుకు రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచినట్లు ఏఓ స్వర్ణలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆర్బీకేల్లో బయోమెట్రిక్ విధానంలో పేరు నమోదు చేసుకుని కాక్-2, జేజీ-11 రకం విత్తనాలు పొందాలని సూచించారు. ఒక రైతుకు కనిష్టంగా 20 కేజీల నుంచి గరిష్టంగా 200 కేజీల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని ఆర్బీకేల్లో పేరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. విత్తనాలు అవసరమైన రైతులు తమ పొలం పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్‌తో ఆర్బీకే సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

స్పందనకు 21 వినతులు

కనిగిరి రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు వివిధ మండలాల నుంచి 21 వినతులు వచ్చినట్లు స్పందన అధికారి రఘు రామయ్య తెలిపారు. కనిగిరి నుంచి 7, వెలిగండ్ల 2, దొనకొండ 1, కొనకనమిట్ల 1, పీసీపల్లి 4, హెచ్ఎంపాడు 3, మర్రిపూడి 1, పామూరు నుంచి 2 అర్జీలను ఆర్డీఓ తోట అజయ్‌కుమార్‌కు అందచేశారు. అర్జీలను పరిశీలించిన తక్షణ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ కార్యాలయ ఏఓ బసిరెడ్డి జయవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

స్పందనకు 12 అర్జీలు

వెలిగండ్ల: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు సోమవారం వివిధ సమస్యలపై 12 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఎస్.వాసు తెలిపారు. ఆన్‌లైన్ పాస్‌పుస్తకాల కోసం 6, పొల ఆక్రమణ సమస్య పరిష్కారానికై 3, పట్టాదారు పాసుపుస్తకం మార్పుకోసం 1, ఖాతా నంబర్ మార్పుకోసం 1, రేషన్‌కార్డు కోసం 1 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వాసు పేర్కొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

పొన్నలూరు: గ్రామాల్లో బాల్య వివాహాలను నిరోధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహిళా పోలీస్ ఎం.స్వర్ణలత పేర్కొన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో సోమవారం బాల్య వివాహాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం 2006 ప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహం చేయకూడదన్నారు. బాల వివాహం చేసినా, ప్రోత్సహించినా రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇండ్లా హరినారాయణ, వలంటీర్లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యతగా ఉండాలి

కనిగిరి రూరల్: ముదిరాజ్‌లు అందరూ ఐక్యతగా ఉండాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఈర్ల విజయరామ రాజు అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని కార్యాలయంలో సోమవారం ముదిరాజ్ యువత సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఇండ్లా రాయుడు, సూరబోయిన గురవయ్య, పల్నాటి వెంకట నర్సింహులు, పుట్టా సుబ్బారావు, రామకృష్ణా, గుర్రప్పుడు, అనీల్, ఈర్ల ప్రభాకర్, ఇండ్ల నరేంద్ర, జి.మాలకొండయ్య, కంటు బాలచంద్రా, కె.కేశవ తదితరులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్థలం కేటాయించాలని వినతి

కనిగిరి రూరల్: ప్రభుత్వ కార్యాలయాల సొంత భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ సోమవారం ఆర్డీఓ తోట అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. డివిజన్ కేంద్రం అయిన కనిగిరి పట్టణంలోని ఆర్డీఓ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఎం, డీఎల్‌డీఓ, మున్సిపల్ డీఈ, ఏపీడీ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు త్వరగా స్థల కేటాయింపు చేయాలని చైర్మన్ గఫార్ కోరారు. ఎన్జీఓ నాయకుడు చిలకల శివరామిరెడ్డి తదితరులున్నారు.

వైద్య శిబిరాలతో పేదలకు మేలు


మూలగుంటపాడు వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ శివరామిరెడ్డి


కొండపి మండలం వెన్నూరులో మాట్లాడుతున్న డాక్టర్ అనూష



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం


నందనవనంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల

సింగరాయకొండ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలందరికీ మేలు కలుగుతుందని సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మూలగుంటపాడు-2 గ్రామ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొన్నారు. తాను కూడా పేదలకు 20 రూపాయలతో వైద్యం చేశానని, తన స్వగ్రామమైన పాకల ప్రజలకు మాత్రం ఉచితంగా వైద్యసేవలు అందించానని గుర్తు చేశారు. కాగా మెడికల్ క్యాంపులో 825 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ ధీరేంద్రకుమార్ తెలిపారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, డాక్టర్ ఉజ్వల, వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవి కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముళ్లపూడి సత్యన్నారాయణ, పంచాయతీ కార్యదర్శి రామారావు, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని వెన్నూరు విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 452 మందిని పరీక్షించినట్లు పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.అనూష తెలిపారు. చిన్న వెంకన్నపాలెం సర్పంచ్ పి శ్రీను, ఎంఈఓ-2 పి.రామారావు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ సునీత, ఎంపీహెచ్ ఈఓ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామీణ పేద ప్రజలకు వరమని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. మండలంలోని నందనవనం గ్రామంలో ఎంపీపీ పాఠశాల ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. 603 మంది రోగులను వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, తహసీల్దార్ ఎస్.ఉషారాణి, ఎంపీడీఓ కె.జలజాక్షి, సర్పంచి ఉప్పలపాటి సింధూజ, నాయకులు స్వర్ణ హరిబాబు, ఎంపీటీసీ కసుకుర్తి మల్లీశ్వరి, కోఆప్షన్ మెంబర్ వేమూరి మీరావలి, డాక్టర్లు కంచుకొండ శ్రీధర రెడ్డి, కె.నాగరాజు, వెంకటేశ్వర నాయక్, గంగా శిరీషా, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పొన్నలూరు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని చెన్నిపాడు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, సర్పంచ్ గుత్తి శారమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, గుత్తి భాస్కర్, సిరిగిరి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పేదలకు వరం

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని తుమ్మగుంట సచివాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇండ్లా రత్తమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు రక్షణగా నిలుస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో డాక్టర్ స్వప్న, ఎన్ చేతన్, ఎస్‌కే ఆయాషాలు వైద్య సేవలు అందించారు. 406 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఓ ఫ్రాన్సిస్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎంవీ విజయ భాస్కర్, ఎస్‌కే జిలానీ, కార్యదర్శి జి.శ్రీనివాసులు, వీఆర్వో మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు వచ్చాయని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె. లలిత, అన్నారు. మండల పరిధి తిమ్మారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారంవైద్య శిబిరంనిర్వహించారు. శిబిరాన్ని ఎంపీడీఓ లలిత ప్రారంభించారు. రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సర్పంచ్ ఎ. అరుణకుమారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, కార్యదర్శి రామక్రిష్ణారెడ్డి, గ్రామ కన్వీనర్ కస్తాల బాలాజీ, వైద్యులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అత్యాల జయన్న కోరారు. మండల పరిధిలోని గుంటుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీని మెరుగుపరడంతోపాటు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, సర్పంచ్ శేషం పేరమ్మ, ఎంపీటీసీఆరుమూళ్ల రవి, మైలా మాలకొండయ్య, సచివాలయాల కన్వీనర్ పరుచూరి రమేష్, మండల యూత్ మహేష్ నాగ్, వైద్యాధికారి రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

పామూరు: ఆరోగ్య సురక్ష ద్వారా పల్లెల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, సర్పంచ్ మెడబలిమి గురవయ్య అన్నారు. మండలంలోని మోట్రావులపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం సర్పంచ్ మెడబలిమి గురవయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విజయ్‌కుమార్, రుబీనా, నరేంద్రలు 378 మందికి పరీక్షలు నిర్వహించి ఎంపీడీఓ సర్పంచ్ చేతులమీదుగా మందులు పంపిణీచేశారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఎం ఆదిలక్ష్మమ్మ, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఎంఎల్‌హెచ్‌పీ కె.సాంబశివరావు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, మారం మాలకొండారెడ్డి, జే.గోవిందయ్య, ఎస్.మాల్యాద్రి, ఎం శివరామయ్య, గంధ ప్రభుదాసు, సీహెచ్‌ఓలు బ్రహ్మానందం, పి.శ్రీధర్, ఎం బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో సైతం కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బోయమడుగులలో సోమవారం సర్పంచ్ బొట్ల చిరంజీవి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు 462 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీచేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కె.సుందరరామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సర్పంచ్ బొట్లా చిరంజీవి, జేసీఎస్ మండల కన్వీనర్, స్థానిక ఎంపీటీసీ బి. తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు యం .అటేలయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు జి.మల్లెంకొండయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు పి.సుబ్బరామయ్య, ఎస్.ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ పాల్గొన్నారు.


తిమ్మారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి


గుంటుపల్లిలో వైద్య శిబిరం


మోట్రావులపాడులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్


బోయమడుగులలో పౌష్టికాహారస్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ

పాహిమాం..శక్తి స్వరూపిణి


పెదయిర్లపాడులో భ్రమరాంబికదేవిగా అమ్మవారు


పామూరు మీనాక్షీదేవి అలంకరణలో వాసవీమాత ఉత్సవ విగ్రహమూర్తి


సింగరాయకొండలో గాయత్రీదేవి అలంకరణలో చెట్టు మహాలక్ష్మమ్మ

కనిగిరి రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంతో పాటు, గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో దేవతామూర్తులకు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక సాయిబాబా దేవస్థానంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అలాగే లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో, కనకదుర్గమ్మ కొవెలలో ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. విశిష్ట పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ గోనుగుంట గోపాల కృష్ణమూర్తి, కొప్పరపు వెంకట సత్యన్నారాయణ, నార్లపాటి సాంబ శివరావు పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు జరిగాయి. నందనమారెళ్లలోని బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు.

పీసీపల్లి: దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా,రు. రెండవరోజు సందర్భంగా ఆలయంలో అమ్మవారు భ్రమరాంబికగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమం, అష్టోత్తర పూజ, చక్రపూజ, లలితా సహస్రనామాలు నిర్వహించారు.

పామూరు: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 2వ రోజు పామూరులో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో సోమవారం వాసవీకన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారు మీనాక్షిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు వేదమంత్రాల నడుమ వాసవీ మాత మూలవిగ్రహమూర్తికి, ఉత్సవమూర్తికి విశేష పూజలు చేశారు. ఆలయ చైర్మన్ ఏడుకొండలు, శేగు క్రిష్టయ్య, దరిశి మస్తాన్ రావు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం రెండవరోజు త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సీఎస్‌పురంలో పెద్దమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు వసతులు కల్పించి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు.


సీఎస్‌పురంలో విశిష్ట అలంకరణలో పెద్దమ్మ అమ్మవారి మూల విగ్రహమూర్తి

గాయత్రీదేవిగా చెట్టుమహాలక్ష్మమ్మ

సింగరాయకొండ: మండలంలోని ఆలయాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారు సోమవారం గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించి తీర్థి ప్రసాదాలు పంపిణీ చేశారు.

గాయత్రి దేవిగా వల్లూరమ్మ తల్లి

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు సోమవారం అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకి దర్శనమిచ్చారు. అర్చకులు నాగేశ్వరరావు, ఉమాశంకర్ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ్య ఈఓ బి.రమేష్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసులు ఏర్పాట్లు చేశారు.

వలంటీరు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

టంగుటూరు: మండలంలోని ఖాళీగా ఉన్న నాలుగు గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రత్నజ్యోతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మర్లపాడులో 2, కొణిజేడులో 2 వలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

Paper Publication Substitutes Service FORM NO - 14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.P.No.34 of 2023 in OA No.1197 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Pentyala Srinivasa Rao & Another

To
(CDR 2) **Sri Durga Cold Storage Pvt Ltd,** Uppugunduru Village, Nagula Uppada Lakshmi Puram Mandalam, Prakasam District-523186.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA/1197/2018** an amount of **Rs.14,01,413/- (Rupees Fourteen Lakhs One Thousand Four Hundred and Thirteen Only)** along with pendentellite and future interest @10.50% p.a. with half yearly rests w.e.f **08/11/2018** till realization and costs has become due against you (Jointly and severally/Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **21/11/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay,-
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 03/10/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

కలిసికట్టుగా ముందుకు సాగండి

- ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు
- విధుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదు
- నీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం (పామూరు): మండలాన్ని అభివృద్ధిలో ప్రథమస్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశహాలులో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డీజీపేట, అంబవరం పాఠశాలల్లో ఉపాధ్యాయులు కొరత ఉందని డీజీపేట ఎంపీటీసీ మితికేల ప్రభావతి, బోయమడుగులలోని ఉపాధ్యాయులను సీఎస్‌పురం, కోవిలంపాడు డిప్యుటేషన్ వేశారని దీంతో బోయమడుగుల పాఠశాలలో కొరత ఏర్పడిందని బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీపీ..తక్షణం విద్యాపరమైన సమస్యలు లేకుండా పరిష్కరించాలని రెండవ ఎంఈఓ రాజాల కొండారెడ్డికి సూచించారు. సీఎస్‌పురం జెడ్పీహెచ్ఎస్ ఆర్వోప్లాంటు మరమ్మతులకు గురై తాగునీరు ఇబ్బందిగా ఉందని ఎంపీటీసీ బత్తుల రమాదేవి తెలపగా, వెంగనగుంట ఎస్సీకాలనీ పాఠశాలలో బోరు మరమ్మత్తులకు గురయిందని సర్పంచ్ మద్దిశెట్టి శైలజ, ఏకునాంపురం స్కూల్‌లో పెచ్చులూడుతున్నాయని ఎంపీటీసీ బి.వెంకటేశ్వర్లు సమావేంలో చెప్పగా నాడు నేడు 3వ విడతలో మిగిలిన అన్ని పాఠశాలలు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలని, బోరును తక్షణం మరమ్మతులు చేయించాలని ఎంపీపీ శాఖాధికారులను ఆదేశించారు. మండలంలో పలుగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని, తీగలు కూడా సరిగా లేవని బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వెంగనగుంట సర్పంచ్ మద్దిశెట్టి శైలజలు ప్రశ్నించగా దీనిపై ఏఈ మోహన్‌రెడ్డితో వివరణ తీసుకున్న ఎంపీపీ ప్రాధాన్యతా క్రమంలో అన్ని గ్రామాల్లో శిథిలమైన విద్యుత్ స్థంబాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. నాగులవరం ఎస్సీకాలనీకి పైపులు దెబ్బతిని కాలనీవాసులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఆర్‌కే.పల్లి ఎంపీటీసీ పాతర లలితమ్మ, సీఎస్‌పురం కాలనీ ప్రాంతాల్లో నీటి వసతి సరిగా లేదని రెండవ ఎంపీటీసీ బత్తుల రమాదేవి సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. పైప్‌లైన్ మరమ్మతులు చేయించి నాగులవరం, సీఎస్‌పురం కాలనీల్లో నీటి ఇబ్బందులు తొలగించాలని ఎంపీపీ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌ను ఆదేశించారు. ఆరేపల్లిలో అంగన్‌వాడీ ఆయా సరిగా విధులు నిర్వర్తించడంలేదని ఆమెను విధుల నుంచి తొలగించాలని ఐసీడీఎస్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి సమావేశంలో తెలపగా దీనిపై సూపర్‌వైజర్ కృపావరం ఇప్పటికే రెండుమార్లు మెమో ఇచ్చామని మరోసారి మెమో ఇచ్చి విధుల నుంచి తొలగిస్తామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే సమావేశానికి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని లేనిచో వారిపై చర్యలకు సిఫారసుచేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, ఎంపీటీసీలు జాజుల తిరిపాలు, గోను సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాలకొండారెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ


మాలకొండారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న సత్యనారాయణరెడ్డి

పామూరు: మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పిచ్చాల మాలకొండారెడ్డి (76) అనారోగ్యంతో ఈ నెల 13వ తేదీ మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కంబాలదిన్నెలోని మాలకొండారెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంకట పార్టీ నాయకులు అంబటి కొండారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, ముడియాల అనంతరెడ్డి, మాల్యాద్రిరెడ్డి, నీలం రమణయ్య ఉన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కనిగిరి రూరల్: పేదలకు తమవంతు సాయం చేయడం, చేయూతనివ్వడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. థెరిస్సా సేవా సమితి, మానవత సంస్థ సభ్యుడైన వాగిచర్ల వెంకటేశ్వర్లు అంతర్జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 20 వార్డులో గల నిరుపేద కుటుంబాలకు నిత్యవసరాలను సోమవారం పంపిణీఏ చేశారు. కౌన్సిలర్ పసుపులేటి దీప, ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్, థెరిస్సా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, పి అరుణోధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతలు వాగిచర్ల వెంకటేశ్వర్లు దంపతులను ఘనంగా సన్మానించారు. సాయి కృష్ణా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దోసపాటి నర్సయ్య పేదలకు, అనాథలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. పాలూరి వెంకటేశ్వర్లు, యేల్చూరి నరేంద్ర, వసంత్ పాల్గొన్నారు.

19న మండల సర్వసభ్య సమావేశం

జరుగుమల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు. అజెండాలో పేర్కొన్న అంశాలకు సంబంధించి సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో రావాలని స్పష్టం చేశారు.

Paper Publication Substitutes Service FORM NO - 14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.P.No.120 of 2023 in OA No.1190 of 2018

Union Bank of India, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Bheemavarapu Nageswara Rao & Others

To
(CDR 1) **Sri Bheemavarapu Nageswara Rao, S/o. Pedanakaih,** Mattigunta Village, N G Padu Mandalam, Prakasam District-523183.
(CDR 2) **Sri Durga Cold Storage Pvt Ltd,** Uppugunduru Village, Nagula Uppada Lakshmi Puram, 1st Mandalam, Prakasam District-523186.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA/1190/2018** an amount of **Rs.14,85,803/- (Rupees Fourteen Lakhs Eighty Five Thousand Eight Hundred and Three Only)** along with pendentellite and future interest @10.50% p.a. compound half yearly rests w.e.f **08/11/2018** till realization and costs has become due against you (Jointly and severally/Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **21/11/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay,-
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 03/10/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer